**Office of the Chief Electoral Officer, Telangana**
**G.A.(Elections)Dept., South H” Block, Secretariat, Hyderabad.**

Press Release                                        Date 10-12-2018

*Rejoinder to some media reports saying that many voters names are missing from the rolls

It has been observed that certain media/social media channels are conveying a wrong impression that the deletion of voter names were done either intentionally or by some mistake.

In this context it is hereby clarified that deletions & inclusions are made as part of voter enrolments as and when a revision of the electoral rolls is undertaken. Objections under Form No.7 are invariably invited from citizens to raise objections within seven days before carrying out deletions. Similarly voters are required to apply in Form 6 if they want their names to be included.

The electoral rolls for the just-concluded Assembly elections were updated only duly taking up an extensive exercise as per the guidelines issued by the ECI. They were published on November 19 with the inclusion of the supplementary list. The elector rolls, which were used for the polling, contained 2,80,64,684 voters as compared to 2,61,36,776 voters in the draft rolls published on 10/09/2018. It is estimated that approximately 26 lakhs voters have been enrolled during the exercise.

Ample time, opportunity and scope were provided to the citizens to register their grievances regarding the deletions of their names, if any, through three methods.

1. They could have checked if their names were in the rolls at all through the Telangana Chief Electoral Officer’s website ceo.telangana.gov.in.

2. They also could have raised the objections by responding to the enrolling authorities by filling the prescribed form ( Form-7 ).

3. They would have done the same through “Check Your Vote” campaign carried out from 26th October to 5th November 2018.

Some voters have reported that their names were not included in the voters list inspite of the fact that they had voted in the last General Elections held in 2014. They are informed that they are required to file an application in Form-6 either online through the National Voter Service Portal or physically to their BLO/ERO. The responsibility for checking of names and enrolment if required lies with the voters and the mere fact that they have voted in the earlier election does not entitle them to vote in subsequent elections.

As the elections to the Parliamentary elections are due to be held shortly, it is once again requested that all eligible voters should take due care to ensure their names are included in the voter’s list. The Office of the Chief Electoral Officer, Telangana will be taking up an extensive exercise for updating the rolls from 26th December 2018 onwards for preparing the electoral rolls with effect from 01.01.2019.

---

DD(Elections)GAD

<u>పత్రికా ప్రకటన</u>

10.12..2018

***ఓటర్ల జాబితా నుండి ఓటర్ల పేర్లు గల్లంతయినట్లు వచ్చిన వార్తలపై ఖండన***

రాష్ట్రంలో ఓటర్ల జాబితానుండి పేర్లు దురుద్దేశపూరితంగా లేదా పొరబాటున తొలంగించి నట్లు కొన్ని వార్తా ప్రసార/ప్రచార సాధనాలు, సామాజిక మాధ్యమాలు తప్పుడు అభిప్రాయాన్ని వెలువరిస్తున్నట్లు తెలిసింది.

ఈ విషయంలో స్పష్టీకరణ కోసం ఈ వివరణ ఇస్తున్నాం – ఆనవాయితీగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టినప్పుడు పేర్లు తొలగించడం లేదా చేర్చడం అనేది సవరణలో ఒక భాగంగా జరిగే పని.  పేర్లను తొలగించడానికి ఏడు రోజుల ముందు ఫారమ్-7ద్వారా నోటీస్ ఇచ్చి సదరు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు ఏవయినా ఉంటే చెప్పుకోవచ్చని తెలియచేయడం జరుగుతుంది. ఒకవేళ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనుకుంటే ఫారమ్-6 ద్వారా ఓటర్లు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఇటీవలే ముగిసిన శాసనసభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు విస్తృతంగా కృషి చేసిన తరువాతనే  వాటిని తాజాగా రూపొందించడం జరిగింది. అనుబంధ జాబితాతో నవంబరు 19వతేదీన వాటిని ప్రచురించడం జరిగింది. తత్ఫలితంగా శాసనసభ ఎన్నికలకు ఉపయోగించిన జాబితా ప్రకారం ఓటర్లు 2,80,64,684 మంది ఉన్నారు. అదే 10.9.2018న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 2,61,36,776 మంది ఉన్నారు. అంటే దాదాపు 26 లక్షల మందిని ఓటర్ల జాబితాలో చేర్చడం జరిగింది.

వారి పేర్ల తొలగింపుకు సంబంధించి ఒకవేళ ఏవయినా అభ్యంతరాలుంటే వాటి నమోదుకు పౌరులకు మూడు రకాల అవకాశాలు ఇవ్వడం జరిగింది.

1. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ceo.telangana@gov.in ద్వారా పౌరులు వారి పేర్లు  ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేవో సరిచూసుకోవడం

2. ఓటర్ల జాబితా అధికారుల నోటీస్ కు స్పందించి నిర్ణీత ఫారం – 7 ద్వారా వారి అభ్యంతరాలను తెలియచేయడం

3. అక్టోబరు 26 నుండి నవంబరు 5, 2018 మధ్య విస్తృతంగా చేపట్టిన 'చెక్ యువర్ ఓట్' (జాబితాలో మీ ఓటు సరిచూసుకోండి) నినాదంతో చేపట్టిన ప్రచారానికి తగువిధంగా స్పందించడం.

2014లో జరిగిన సాధారణ ఎన్నికలలో తాము ఓటు వేసినప్పటికీ ప్రస్తుత ఓటర్ల జాబితా నుండి తమ పేర్లను తొలగించారని కొందరు ఓటర్లు తెలియచేసారు. జాతీయ ఓటరు సర్వీస్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కానీ లేదా తమ సమీపంలోని బూత్ స్థాయి అధికారి/ఎన్నికల రిటర్నింగ్ అధికారివద్దకు వెళ్ళి కానీ ఫారమ్ -6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వారికి తెలియ చేయడం జరిగింది. ఓటర్లజాబితాలో వారి పేర్లున్నాయో లేవో సరిచూసుకుని అవసరమయితే మళ్ళీ చేర్పించుకునే బాధ్యత ఓటరుదే. అంతకుముందు ఎన్నికలలో ఓటు వేసినంత మాత్రాన తరువాత ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హత కాజాలదు.

త్వరలో పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నందువల్ల ఓటర్ల జాబితాలో వారి పేర్లు చేర్పించుకోవాలని మరోసారి ఎన్నికల సంఘం కోరుతున్నది. జనవరి 1, 2019 నుండి తాజా ఓటర్ల జాబితా తయారీ సన్నాహాలు మొదలవుతున్నందువల్ల డిసెంబరు 26, 2018 నుండి తాజా సవరణలను రాష్ట్ర ఎన్నికల కార్యాలయం విస్తృతంగా చేపడుతున్నది.

......................